క్లుప్తంగా

శుద్ధిచేసిన నీటిని తాగాలి



చెన్నారావుపేట : ప్రజలు శుద్ధిచేసిన నీటిని మాత్రమే తాగాలని బాలవికాస సంస్థ అధికారులు అల్లకుంట సంపత్, శ్రీనివాస్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్‌లో బుధవారం నీటి శుద్ధీకరణ పథకం–2023 గ్రామస్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నీటిని శుద్ధిచేసే విధానాన్ని అలవరుచుకోవాలన్నారు. వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా ఉండేందుకు ఈ విధానం తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిద్దన రమేష్, లింగగిరి సర్పంచ్ మాదారపు భాస్కర్, శంకరం తండా సర్పంచ్ భద్రు, ఉప సర్పంచ్ లింగస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని శాయంపేట హవేలికి చెందిన కొంగర సాయిబాబు(ధర్మ) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, బుధవారం గ్రామస్తులు రూ.21,800ల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. బీఆర్ఎస్ మండల నాయకుడు ముంత రాజయ్య, సర్పంచ్ రాజబోయిన రజిత, భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శి రవికర్‌బాబు ఉన్నారు.

మంచి మార్గంలో నడిపించాలి



నర్సంపేట : చిన్నారులను మంచి మార్గంలో నడిపించాలని బ్రదర్ స్టీవెన్సన్, ఎంఎస్ ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని కల్వరీ బాప్టిస్ట్ చర్చిలో బుధవారం వన్‌డే సీబీసీ టీచర్స్ ట్రెయినింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీబీసీ టీచర్లకు డాన్స్‌లు, నాటికలు, పాటలు నేర్పించారు. కార్యక్రమంలో అశోక్, ఇసాక్, ప్రశాంత్, బిర్రు దినాకర్, టీచర్లు పాల్గొన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన యాదనాల లక్ష్మి అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. కాగా, లక్ష్మి మృతదేహంపై బీఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. మహ్మద్ రఫీ, కంది కృష్ణ చైతన్యరెడ్డి, పసునూటి రమేష్, తప్పెట రాజేందర్, సురేష్, స్వామి ఉన్నారు.

బొడ్రాయికి ప్రత్యేక పూజలు



నర్సంపేట రూరల్ : నర్సంపేట సర్వాపురం ఎస్సీకాలనీ బొడ్రాయి, పోచమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ఠించి ఏడాది పూర్తికావడంతో నాల్గో వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు–కవిత, శీలం సత్యనారాయణ–శాంతమ్మ దంపతులు, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బిందెలతో నీళ్లు, పాలు, పెరుగు అభిషేకాలు నిర్వహించారు.

బీమా నగదు అందజేత

నర్సంపేట : పట్టణంలోని శ్రీభక్త మార్కండేయ పురుషుల పొదుపు సంఘం సభ్యులు కొంపెల్లి శివకోటి, తుమ్మ విజేందర్ ఇటీవల మృతి చెందారు. కాగా, శివకోటి భార్య కళ్యాణికి రూ.29వేల 675లు, విజేందర్ భార్య విద్యకు రూ.20వేల 356లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాల గౌరవ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, రుద్ర ఓంప్రకాశ్, కూచన శ్రీనివాస్‌రావు, శ్రీరాముల శంకరయ్య, గడ్డం రాజేందర్, మెరుగు సాంబయ్య,పుట్ట రామస్వామి, పెండెం వెంకటేశ్వర్లు, వడిచెర్ల రమేష్, సంగెపు రమేష్, చిప్ప శ్రావణ్‌కుమార్, తుమ్మ ఈశ్వరయ్య, పెండెం రమేష్, వెంగళ కిరణ్, బేతి కన్నయ్య పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : బాధిత కుటుంబానికి బీమా ఎంతో ధీమా ఇస్తోందని కుంటపల్లి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు చిర్ర మొగిలి అన్నారు. పొదుపు సంఘంలో సభ్యులైన రాగిరి శివారెడ్డి, చింతకింది సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, బుధవారం సామూహిక, అభయనిధి బీమా కలిపి శివారెడ్డి భార్య విజయలక్ష్మికి రూ.88,686లు, సతీష్ భార్య గౌరికి రూ.65,146లు అందజేశారు. ఉపాధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి, డైరెక్టర్లు చిర్ర ప్రకాష్, బొజ్జ సురేష్, చంద్రకాంత్, సురేందర్, గోపి, శ్రీనివాస్, ఇంద్రయ్య, బాబు, రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్.. పేదలకు వరం

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి తదితరులు

సంగెం : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని తన నివాసంలో సంగెం, గీసుకొండ, గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14 మంది లబ్ధిదారులకు రూ.7.86లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధితో పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని ఆయన అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పలు కారణాలతో ఇటీవల మృతి చెందారు. మృతులు పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కులను హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం పంపిణీ చేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



జోడో యాత్రలో దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 3, 4, 5, 15డివిజన్లలో హాథ్ సే హాథ్ జోడోయాత్రను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి ఇంటింటికి తిరిగారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ మతం పేరుతో బీజేపీ ప్రజలను విడగొడుతుంటే బీఆర్ఎస్ రాష్ట్ర సంపదను దోచుకుంటుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఓర్సు తిరుపతి, బత్తిని రాజేందర్, కర్నాటి పార్వతమ్మ, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'దొంతిని విమర్శించే నైతిక హక్కు లేదు'

చెన్నారావుపేట : మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎవరికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చాక రూ.98 లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఎవరికి ఇచ్చారో చెప్పాలన్నారు. తెలంగాణలో బలిదానాలకు చలించిన తల్లి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. అన్ని రకాల ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీని, దొంతి మాధవరెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ప్రజాదరణలేని పార్టీ.. బీజేపీ

ఖానాపురం : బీజేపీకి కనీసం ప్రజా ఆదరణ లేదని, మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డిని విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్, మండల యూత్ నాయకుడు వీరమనేని సాగర్‌రావు అన్నారు. ఈ మేరకు బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. స్థాయి లేని వారు కూడా మాధవరెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు.ఇప్పటికైనా బీజేపీ నాయకులు తప్పుడు వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.

'నిరుద్యోగ మార్చ్'ను జయప్రదం చేయాలి



నర్సంపేట: మాట్లాడుతున్న నర్సింహరాములు



చెన్నారావుపేట: మాట్లాడుతున్న అజయ్ కుమార్

నర్సంపేట : నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు కోరారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిలువేరు రజనిభారతి, పంజాల రాము, కొంపెల్లి రాజేందర్, రామాంజనేయులు, మల్యాల సాంబమూర్తి, విజయరాణి, పుట్ట కవిత, గూడూరు సందీప్, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ఈ నెల 15న వరంగల్‌లో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని నెక్కొండ మాజీ ఎంపీపీ, చెన్నారావుపేట ఇన్‌చార్జ్ గటిక అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమకొండలోని అలంకార్ సెంటర్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు నిరుద్యోగ మార్చ్ ఉంటుందన్నారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ దామరుప్పుల శేఖర్, సోలేటి రవి, పోతరాజు రాజు, వనపర్తి మల్లయ్య, బానోత్ వీరమ్మ, లక్ష్మీనర్సయ్య, అమృ నాయక్, రమేష్, తదితరులు ఉన్నారు.

గీసుకొండ : బీజేపీ తలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న పిలుపునిచ్చారు. బుధవారం గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బండి సాంబయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ చౌదరి, సీఎస్సార్ వర్మ, సునిల్, హరీష్, అనిల్, గోవింద్‌సింగ్, వంశి, పసునూరి శివ, కిషోర్, ప్రశాంత్, శ్రీధర్, క్రాంతి, భరత్, రాము, సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలపై నేడు విచారణ

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామపంచాయతీలో ఫోర్జరీ సంతకాలపై డీపీఓకు ఉపసర్పంచ్ ఫిర్యాదు చేశాడు. దీంతో గ్రామ పంచాయతీలో గురువారం ఎంపీఓ శ్రీనివాస్ విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది. సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ పీర్య సంతకాలు ఫోర్జరీ చేసినట్లు తేలిందని, 15వ ఆర్థిక సంఘం నిధులను ఆన్‌లైన్ లావాదేవీలు కాకుండా నేరుగా ఉపసర్పంచ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి చెక్కు ద్వారా డబ్బులు తీసుకున్నట్లు గొడవ జరిగింది. దీంతో పాటు వివిధ పనుల నిమిత్తం ఫోర్జరీ సంతకాలు చేసి వర్ధన్నపేట ఎస్‌బీఐలో చెక్కుల ద్వారా డబ్బులు తీసుకోవడానికి వెళ్లగా చెక్కులు రిటర్న్ వచ్చినట్లు సమాచారం. విషయంపై నేడు పంచాయతీలో విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది.

16న 'మోడల్' ప్రవేశ పరీక్ష

ఖానాపురం : ఆదర్శ(మోడల్) పాఠశాలలో ప్రవేశాలకు ఈనెల 16న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ దామెర రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మోడల్‌స్కూల్‌లో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. 6వ తరగతి వారికి ఉదయం 10నుంచి 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి రావాలన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

వ్యవసాయానికి అనుసంధానం చేయాలి



ఉత్తరాలు పోస్టు చేస్తున్న ఎంపీపీ రమేష్‌నాయక్

నెక్కొండ : ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఉత్తం యుద్ధంలో భాగంగా కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పోస్టు కార్డుల ద్వారా సందేశం పంపారు.

ఉత్తర ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

నల్లబెల్లి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తర ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆ పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ అన్నారు. నల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉత్తర ఉద్యమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు, రైతులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర మంత్రికి ఉత్తరాలు పోస్టు చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ ప్రతి ఒక్కరికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి అనుసంధానం చేయాల్సిందే

చెన్నారావుపేట : జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం కేంద్ర ప్రభుత్వం చేసే వరకు ఉత్తర యుద్ధం ఆగదని బీఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, ఎంపీపీ బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని చెరువుకొమ్ముతండా, ఎల్లాయగూడెం, బోడ మాణిక్యం తండా, పదహారు చింతల్ తండా గ్రామాలలోని రైతులు, కూలీలు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి ఉత్తరాలను పోస్ట్ చేశారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



నర్సంపేట: కంటి వెలుగు శిబిరంలో కౌన్సిలర్



వర్ధన్నపేటలో..

నర్సంపేట : పట్టణంలోని 1వ వార్డు ఎన్‌జీఓఎస్ డెవలప్‌మెంట్ కమిటీ హాలులో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం 12, 13, 17,18తేదీలలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపురం రాజేష్, ఎండి.అఫ్జల్, రమేష్, సతీష్ పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సర్పంచ్ రమేష్, డాక్టర్ సరోజ తెలిపారు. ఈ మేరకు మండలంలోని గొల్లపల్లిలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు కంటి వెలుగు శిబిరానికి చేరుకుని కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అద్దాలు వెంటనే ఇవ్వడం జరుగుతుందని, అవసరం ఉన్న వారికి ఆర్డర్ చేసి తెప్పించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వరంగల్ (పర్వతగిరి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమల అన్నారు. ఈ మేరకు మండలంలోని పెద్దతండా గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు కంటి వ్యాధులను నయం చేయడం కోసమే కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే తూర్పుతండా, నారాయణపురం గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు లూనావత్ గణేష్, బానోత్ విజయ, రామ్మోహన్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి ప్రారంభించి మాట్లాడారు. అంధ్వత నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగును తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేశ్ ఖన్నా, సర్పంచ్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శులతోనే ప్రగతి'



దుగ్గొండి: ఎంపీపీ, ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



సంగెం: కేక్ తినిపిస్తున్న ఎంపీపీ కళావతి



రాయపర్తిలో..



నల్లబెల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సునీత

సంగెం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో విధులు నిర్వహించడం వల్లనే గ్రామాలు అన్నిరంగాల్లో ప్రగతి సాధిస్తున్నాయని ఎంపీపీ కళావతి అన్నారు. బుధవారం నాటికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే సీఎం జేపీఎస్‌లకు తీపి కబురు చెప్పి క్రమబద్ధీకరణ చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి దయతలిచి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీఓ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఖలీల్, ఏపీఓ లక్ష్మి పాల్గొన్నారు.

అధికారులకు వినతిపత్రం..

చెన్నారావుపేట : మండలంలోని పంచాయతీలలో జూనియర్ కార్యదర్శులుగా నియమితులై నాలుగేళ్లు పూర్తి చేసుకోవడంతో ఎంపీపీ బాదావత్ విజేందర్, ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీధర్‌రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.రాగి రాజుకుమార్, శ్యాంప్రసాద్, వికాస్, రాజు, శ్రావణ్, మహేష్, మాలతీ, జ్యోతి, స్వరాజ్యం ఉన్నారు.

15 రోజుల్లో తేల్చకుంటే సమ్మె చేస్తాం

దుగ్గొండి : ఉద్యోగంలో చేరి నాలుగేళ్లయినా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించకపోవడాన్ని నిరసిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎంపీపీ కాట్ల కోమలకు బుధవారం వినతిపత్రం అందించారు. 15రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే సమ్మె చేస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతకు ముందు ఉద్యోగంలోకి వచ్చి నాలుగేళ్లపూర్తి అయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వినోద్, రాజు, కవిత, స్రవంతి, రజిని, వాణి, స్పందన, శ్రీకాంత్, ఆనంద్, రజియా, శివ, దిలీప్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ఖానాపురం : గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్‌కట్ చేసి ప్రజాప్రతినిధులను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుమణవాణి, ఎంపీఓ రవి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే రెగ్యులరైజేషన్ చేస్తుంది

నల్లబెల్లి : నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలం పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రెగ్యులరైజేషన్ చేస్తుందని ఎంపీపీ ఊడుగుల సునీత అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఎంపీపీ బుధవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని టీపీఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, ధర్మేందర్, శ్రవణ్, విష్ణు, రాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్, రహీమ్, అనిల్, రమేష్, బాలు, శ్రీనివాస్, జ్యోతి, అఖిల, అనిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంబురాలు

రాయపర్తి : నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పురోగతి కోసం తోడ్పాటు అందించే క్రమంలో కార్యదర్శుల పనితీరు కీలకంగా దోహదపడిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్, నర్సయ్య, అశోక్, విజేందర్ లక్ష్మీ, రాజు ఒడ్డెపెల్లి, అజిత్ రెడ్డి, అనిల్, రాకేష్, రాజశేఖర్, భరత్, తిరుపతి, శాంతి రాజు, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' నిర్వీర్యానికి కేంద్రం కుట్ర



దుగ్గొండి: ఉత్తరాలు పంపుతున్న ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి: ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర పన్నిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఉత్తర యుద్ధం కార్యక్రమంలో ఉపాధిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్‌చేస్తూ ఉత్తరాలు పంపే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మహిళలు, రైతులతో కలిసి ఉత్తరాలు పంపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల వారీగా పని దినాలను 50 శాతం తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ నాగరబోయిన మమతామోహన్, జంగా రాజిరెడ్డి, గుడిపెల్లి ధర్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'ఉపాధి'పై షరతులు ఎత్తివేయాలి

ఖానాపురం: ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులను ఎత్తివేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు, ఉపాధి హామీ కూలీలతో కలిసి ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, సర్పంచ్ గొర్రె కవితారవి తదితరులు పాల్గొన్నారు.

గురిజాలలో..

నర్సంపేట రూరల్: ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలో పోస్టు కార్డు సందేశం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు



వర్ధన్నపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఊరూరా వైభవంగా నిర్వహించుకోవాలని వర్ధన్నపేట అంబేడ్కరిజం జేఏసీ కన్వీనర్ పిలుపునిచ్చారు. బుధవారం అయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమాలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరవుతారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అంబేడ్కర్‌కు ఘనమైన నివాళులర్పించాలని కోరారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



నర్సంపేట : రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ఈనెల 19వ తేదీన నిర్వహించే మహ్మద్‌గౌస్ ద్వితీయ వర్ధంతి సభ, స్థూపం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని మార్క్స్‌కాలనీలో బుధవారం ఆవిష్కరణ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సభకు ఎంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్, ఆర్ఎంపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగత్‌రాం పాస్ల,పొలిట్‌బ్యూరో సభ్యుడు కిరణ్‌జిత్‌సింగ్‌శేఖన్, రాజాదాస్, కాట నాగభూషణం హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో సామాజిక,ప్రజా సంఘాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.